# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, MAY 2022 | NO. 6


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- సామెతలు 22 : 1-10**

1. గొప్ప ఐశ్వర్యముకంటె మంచి పేరును వెండి బంగారములకంటె దయయు కోరదగినవి.
2. ఐశ్వర్యవంతులును దరిద్రులును కలిసియుందురు వారందరిని కలుగజేసినవాడు యెహోవాయే
3. బుద్ధిమంతుడు అపాయము వచ్చుట చూచి దాగును జ్ఞానములేనివారు యోచింపక ఆపదలో పడుదురు.
4. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వినయమునకు ప్రతిఫలము ఐశ్వర్యమును ఘనతయు జీవమును దానివలన కలుగును.
5. ముండ్లును ఉరులును మూర్ఖుల మార్గములో ఉన్నవి తన్ను కాపాడుకొనువాడు వాటికి దూరముగా ఉండును.
6. బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.
7. ఐశ్వర్యవంతుడు బీదలమీద ప్రభుత్వముచేయును అప్పుచేయువాడు అప్పిచ్చినవానికి దాసుడు.
8. దౌష్ట్యమును విత్తువాడు కీడును కోయును వాని క్రోధమను దండము కాలిపోవును.
9. దయాదృష్టిగలవాడు తన ఆహారములో కొంత దరిద్రునికిచ్చును అట్టివాడు దీవెననొందును.
10. తిరస్కారబుద్ధిగలవాని తోలివేసినయెడల కలహములు మానును పోరు తీరి అవమానము మానిపోవును



# మనము అంత్య దినములలో నివసించుచున్నామా?

## ARE WE LIVE IN THE LAST DAYS?

-సహోదరుడు. యమ్. పాల్‌రాజ్

రష్యా మరియు ఉక్రెయిన్, దానియొక్క పొరుగు దేశమునకు మధ్య జరుగుచున్న యుద్ధముచేత ప్రపంచము ఇబ్బందికర స్థితిలోనికి వెళ్లినది. యుద్ధము ఫిబ్రవరి 24, 2022న ప్రారంభ మయినది మరియు ఇతర దేశములకు చెందిన విద్యార్థులు వారి దేశములకు వెళ్లుటకు వీలుగా ఉండులాగున మార్చి 5వ తేదీన యుద్ధము 7 గంటలు ఆగిపోయినప్పటికి తరువాత తిరిగి ప్రారంభించబడి ఇప్పటికి కొనసాగుచున్నది. మొదటి దినమున రష్యా ఉక్రెయిన్‌మీద పట్టు సాధించినప్పటికి ఉక్రెయిన్ నుండి తీవ్ర ఎదురుదాడిని ఎదుర్కొంటుంది. మార్చి 21, 2022 నాటికి యుద్ధము ప్రారంభమై 26వ రోజు. స్నేహ దేశములనుండి యుద్ధోపకరములు రావడము చేత గట్టిగా ఉక్రెయిన్ రష్యా దాడిని ఎదుర్కొంటుంది, ఉక్రెయిన్ రష్యాతో ఎంతమాత్రము సరితూగలేనిది. ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్ మరియు నాటోలో చేరుటకు ప్రయత్నింస్తుందనేది రష్యా యొక్క సణుగు. ఉక్రెయిన్ వాటిలో చేరినట్లయితే, నాటో సైన్యములకు రష్యా సరిహద్దులలో ప్రవేశించుటకు ప్రత్యక్ష ప్రవేశమునకు మార్గము తెరవబడుతుంది! అనేక యూరోపియన్ దేశాలు రష్యాకు సమీపముగా ప్రస్తుతము నివసించుచున్నాయి. కాబట్టి రష్యా యొక్క భయములు కనుగొనబడలేవు. సార్వభౌమాధికారము కలిగిన దేశమైన ఉక్రెయిన్ వారి యొక్క స్వంత ప్రాధాన్యతలను ఎన్నుకొను అవకాశము వారికి ఉన్నది. ఈ యుద్ధము రష్యా యొక్క గర్వమును సూచిస్తుంది! ప్రపంచదేశాలు ప్రత్యేకముగా అమెరికా మరియు పశ్చిమదేశాలు రష్యాను తీవ్రముగా ఖండించాయి మరియు దానికి వ్యతిరేకముగా ఆంక్షలు విధించాయి. బ్రిటన్ మరియు జర్మనీ వంటి యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు యుద్ధోపకరములను సరఫరా చేసాయి. ప్రసిడెంట్ జోబైడెన్ చెప్పినదేమనగా నాటోదేశాలు ఈ యుద్ధములో ప్రత్యక్షముగా ప్రవేశించవు ఏలయనగా ఇది మూడవ ప్రపంచ యుద్ధమునకు దారితీస్తుంది. ప్రస్తుతము ఈ విధముగా ఉన్నది, అయితే ఆలోచనలు మరియు నిర్ణయములు మారవచ్చును ఏలయనగా పరిస్థితిని గమనించుటకు అమెరికా మరియు యూరోపియన్ దేశాలు అత్యావసర సమావేశమును బ్రస్సెల్స్‌నందు ఒకటి మరియు రెండు దినములలో ఏర్పాటుచేయుటకు నిర్ణయించుకున్నాయి. రష్యన్లు ఉక్రెయిన్ పట్టణములను అధికబలముతో నాశనము చేయుచున్నారు! వారు సూపర్‌సోనిక్ యుద్ధ విమానములు మరియు అధునాతన బాంబులను ఉపయోగిస్తు ఉక్రెయిన్ పట్టణమును నాశనము చేయుచున్నారు. వెంటనే యుద్ధమును ఆపివేయుటలో రష్యా ప్రపంచ స్వరమును లేక అంతర్జాతీయ నీతికోర్టు యొక్క స్వరమును వినే స్థితిలో లేనట్లుగా కనిపిస్తుంది.

ఉక్రెయిన్ ప్రసిడెంట్ వొలొడిమిర్ జెలెన్‌స్కీ ఒకప్పుడు హాస్యనటుడిగా ఉండేవాడు అయితే రాజకీయనాయకుడిగా మార్పుచెంది ఇప్పుడు యుద్ధమునందు ఒక హీరోగా నిలిచాడు మరియు ఉక్రెయిన్ ప్రజలందరు కూడ అతని వెనుక ఉన్నారు. ఇశ్రాయేలు పార్లమెంటుతో తాను ఇటీవల మాట్లాడుచున్న సమయములో, నేను ఒక యూదుడను మరియు నాకు సహకరించమని కోరుకున్నాడు.

ప్రస్తుతము ఇశ్రాయేలు ప్రధానమంత్రి నఫ్తాలి బెన్నెట్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానము మేరకు ఏప్రియల్ 02, 2022వ తేదిన భారతదేశమును దర్శించుటకు ప్రణాళిక కలిగియున్నాడు. కాబట్టి ఇశ్రాయేలు యుద్ధ సిద్ధపాట్లలో లేనట్లుగా ఉన్నది. రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య జరుగుచున్న యుద్ధములో ఇండియా తటస్థముగా ఉండిపోయినది. ఏది ఏమైనప్పటికి భారతదేశము ఉక్రెయిన్‌కు మానవ సహాయమును అందించుటకు చేయిచాపినది.

...... తరువాయి భాగము 3వ పేజిలో

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



**యెహోవా దక్షిణహస్తము మహోన్నత మాయెను యెహోవా దక్షిణహస్తము సాహసకార్యములను చేయును ( కీర్తన 118: 16).**

ప్రభువునందు ప్రియమైన సహోదరులారా,

మేము మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము.

మీ ప్రార్థనలు మరియు మాకు మీ సహకారము దినదినము మమ్ములను ఉన్నత స్థానమునకు తీసుకొనిపోవును. కాబట్టి, మేము మీకొరకు ప్రార్థించుటకు బద్ధులమైయున్నాము. మీకు ధన్యవాదములు అని తెలియజేయుటకు మేము ఎంతగానో ధన్యతను సంపాదించుకొనినవారము.

మే నెలలో, పిల్లలు మరియు యౌవనులు భారతదేశములో పాఠశాలలు మరియు కళాశాలలు సెలవులను ప్రకటించటము చేత ఎంతగానో సంతోషించుదురు. ఈ సెలవుదినములలో, లోకవిషయముల కొరకు సమయమును వృథా చేసుకొనవద్దు, అయితే మేము మిమ్మును మరియు మీ పిల్లలను ప్రోత్సహించునది ఏమనగా ప్రభువు కొరకు సమయమును ఉపయోగించి ఉపయోగకరమైన పనులను చేయుము. మీ సంఘ ప్రత్యేక కార్యక్రములలో పాలుపంపులు పొందండి మరియు మీ సంఘములోని అన్ని పనులలో పాలుపంపులు పొందుచు దేవుని సంతోషపెట్టండి. మీరు అటువంటి పనులను చేసినట్లయితే దేవుడు మీ కుటుంబములను ఆశీర్వదిస్తాడు. మీకు మరియు మీ కుటుంబములకు ప్రభువు అనేక మంచి కార్యములను చేసియున్నాడు. ఆ ఉపకారములను మరచిపోవద్దు.

మీ దేవుని సేవకులుగా మేము ఉత్సాహముతో మరియు గొప్ప ప్రేరణతో కార్యక్రమములలో పాలుపంపులు పొందాము. మా ఆంగ్ల ఉన్నత పాఠశాల, తమిళ్ సాయంకాల బైబిల్ కళాశాల, హిందీ ఆన్‌లైన్ బైబిల్ కళాశాలలు, ఆంగ్లము మరియు తమిళమునందు దూరవిద్య కోర్సులు చాలా శక్తివంతముగా నిర్వహించబడుచున్నాయి మరియు 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికతో కలసి ఈ కోర్సులు సఫలవంతముగా నిర్వహించబడుచున్నాయి. మా పెరిగిన సంఘ కార్యక్రమములు మరియు హిందీ రెసిడెన్షియల్ బైబిల్ కళాశాల వచ్చే నెల నుండి పనిచేయుట ప్రారంభము చేయును. ఈ కార్యక్రమములన్నియు క్రమముగా జరుగుట కొరకు మేము మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.

మీలో అనేకులు మేము అడుగక మునుపే మా అక్కఱలను ఎరిగి మాకు కానుకలను సమర్పించుచున్నారు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, గూగుల్ పే, మనియార్డర్, చెక్ మరియు డి.డిల ద్వార డబ్బులను మాకు పంపుచు ఉన్నారు. మేము ఎంతగానో ప్రోత్సహించబడ్డాము మరియు మన శక్తిగల దేవుడైన యేసుక్రీస్తు నామములో మిమ్ములను మేము ఆశీర్వదించుచున్నాము. కృపాక్షేమములు మీ వెంట వచ్చును గాక!

మాలో కొందరు మరియు మా కుటుంబ సభ్యులు శరీరపరముగా బలహీనముగా ఉన్నారు. ప్రత్యేకముగా, సహోదరుడు పాల్‌రాజ్ మరియు పాస్టర్ ముత్తు వారి అనారోగ్యము నుండి త్వరగా కోలుకొనునట్లు ప్రత్యేకముగా వారికొరకు ప్రార్థించుము.

మేము మిమ్ములను ప్రేమించుచున్నాము మరియు మీ కొరకు ఎంతో ఆసక్తితో ప్రార్థనచేయుచున్నాము. మేము మీ ఉత్తరములు, ఈ-మెయిల్లు, టెలిఫోన్ కాల్స్ మరియు ఇతర అన్ని సహకారములు మరియు సహాయమును బట్టి మీకు ధన్యవాదములు తెలియజేయుచున్నాము. మీ విన్నపములు మరియు విజ్ఞాపనములను మేము దేవునికి తెలియజేయాలి.

దేవుని కృప మీకు తోడైయుండునుగాక! ఆమెన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

**(+91) 98412 71858 / 98410 71858,**
**E.mail : samselvaraj333@gmail.com**



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call

1వ పేజి తరువాయి భాగము.....

యుద్ధము ప్రారంభమై 26వ రోజు అయినది, ఇది ప్రపంచయుద్ధముగా మారే అవకాశము ఉన్నది. ఆ విషయములో, రష్యా వారి యొక్క ప్రధాన శత్రువైన ఇశ్రాయేలుమీద యుద్ధము ప్రారంభము చేయాలి! ఈ విధముగా ఇది మూడవ ప్రపంచయుద్ధముగా మారే అవకాశము ఉన్నది. జెలెన్‌స్కీ ప్రకారము, ఇశ్రాయేలు ఏ దేశము లేక దేశములమీదనైనా యుద్ధము చేయటానికి సైన్య బలమును కలిగియున్నది ఇశ్రాయేలుమీద దాడి జరిగినట్లయితే రాబోవు దినములలో పరిస్థితులు ఏ విధముగా మార్పు చెందుతాయో ఎవరు ఎరుగరు.

పరిశుద్ధ గ్రంథ ప్రకారముగా, హార్మగెద్దోను యుద్ధమునకు ముందు, రష్యా ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా రావాలి. ఇశ్రాయేలు యుద్ధములో విజయము సాధించాలి మరియు ఇశ్రాయేలు ప్రజలు మిగిలిన యుద్ధ యంత్రములను 7 సంవత్సరములు కట్టెలుగా ఉపయోగించాలి! నేటి దినములలో, రష్యా నార్వే నుండి ప్రత్యేకమైన చెక్కను తెప్పిస్తు యుద్ధ విమానములను నిర్మించుటకు అనగా ఏడంతలు బలమైన యుద్ధ విమానములను నిర్మించుటకు దీనిని ఉపయోగిస్తుంది. అయితే బరువులో ఇది తక్కువగా ఉంటుంది. (యెహెజ్కేలు 38 మరియు 39). అయితే ప్రతిది దేవుని చిత్త ప్రకారముగానే జరుగును అని మనము ఎరుగుదుము! ప్రపంచ ప్రజల క్షేమము కొరకు మనము ప్రార్థన చేద్దాము!

ప్రస్తుత యుద్ధము ముగింపునకు వచ్చినప్పటికి, దేవుని ప్రణాళిక ప్రకటన గ్రంథములో నియమించబడినది. ఏడు ముద్రలు విప్పబడటము, ఏడు బూరలు ధ్వనించడము మరియు ఏడు పాత్రలు కుమ్మరింపబడటము అనునవి ప్రభువు ప్రణాళిక ప్రకారము జరుగును. మొదటి నాలుగు ముద్రలు విప్పబడటము యొక్క ఫలితములను మనము అనుభవించుచు ఉన్నాము. ఐదవ ముద్ర ఏడేండ్ల శ్రమల కాలములోని మొదటి మూడున్నర సంవత్సర కాలములో విప్పబడుతుంది ఆ కాలములో ప్రజలు హతసాక్షులుగా మరణిస్తారు. నేను బలముగా విశ్వసించునదేమనగా మనము మొదటి నాలుగు ముద్రలు విప్పబడిన కాలములో నివసించుచున్నాము ఏలయనగా మనము సూచనలు మరియు ఆశ్చర్యకార్యములు ప్రపంచములో మరియు ప్రకృతిలో చోటుచేసుకోవడమును చూస్తున్నాము. రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య యుద్ధము ముద్రలు విప్పబడిన కారణముగానే జరుగుచున్నాయి. పరిశుద్ధ గ్రంథములోని మత్తయి సువార్త 24వ అధ్యాయములో యేసుక్రీస్తు వారు ఈ విషయాలను చెప్పారు. ప్రపంచ నాశనము మరియు తన రాకడకు, యేసుక్రీస్తు ఒక సమాంతర విషయమును చెప్పారు అదేమనగా నోవహు దినములలో ప్రపంచము ఏ విధముగా నాశనమైనదో అదే విధముగా తన రెండవ రాకడలో జరుగును అని చెప్పారు. తాను తన కుటుంబము మాత్రమే ప్రవేశించు విధముగా నోవహు ఒక ఓడను నిర్మించాలని దేవుడు అతనిని కోరుకున్నాడు ఏలయనగా ఆయన ప్రపంచమంతటిని జలప్రళయముచేత నాశనము చేయబోవుచున్నాడు. నోవహు దేవునికి లోబడి దేవుని ఆజ్ఞ ప్రకారముగా తాను మరియు తన కుటుంబము కలసి ఓడను కట్టుటకు ప్రారంభము చేశారు. నోవహు ఆ పనిని పూర్తిచేయుటకు 100 సంవత్సరములు పట్టిందని బైబిలు పండితులు చెప్తారు. ఆ కాలములోని ప్రజలు నోవహును చూచి అపహసించారు. ఏదిఏమైనా, మారుమనస్సు పొందాలని మరియు ఓడలో ప్రవేశించాలని నోవహు ప్రకటించాడు ( 2 పేతురు 2:5). అయితే ఎవరును అతడు చెప్పిన దానిని పట్టించుకొనలేదు. ప్రభువుచేత నియమించబడిన ప్రకారముగానే ఓడ కట్టడము పూర్తి అయినది.

యేసు చెప్పినదేమనగా, నోవహు దినములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకడయును ఆలాగే ఉండును జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్లిన దినము వరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లిచేసికొనుచు పెండ్లికిచ్చుచునుండి జలప్రళయమువచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగకపోయిరి, ఆలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును (మత్తయి 24:37-39).

ప్రస్తుత ప్రపంచము నోవహు దినములకంటే ఎంతమాత్రము చక్కగా లేదు. ప్రపంచమంత పూర్తిగా చెడుతనము మరియు అసహ్యమైన కార్యములతో నిండిపోయి ప్రభువు యొక్క జోక్యమును ఆహ్వానిస్తుంది. మనము చివరి దినములలో నివసించుచున్నాము!

యేసు ఎప్పుడు వచ్చును అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న? ఏడేండ్ల శ్రమల కాలము ప్రారంభము కాకమునుపే మరియు అంత్యక్రీస్తు ప్రత్యక్షము కాకమునుపే యేసుక్రీస్తు వస్తాడు అనేది అనేకుల అభిప్రాయము. కొంతమంది 2వ థెస్సలోనిక 2:1-3వ వచన ప్రకారము అంత్యక్రీస్తు శ్రమలకాలములో ప్రవేశిస్తాడని చెబుచున్నారు. ఎప్పుడు అంత్యక్రీస్తు వస్తాడు అనేది వివాదాస్పదము కాదు? యేసు శ్రమల కాలము ముగింపులో ఒలీవల కొండమీదికి దిగును మరియు హార్మగెద్దోను అను స్థలమున ఆయన అంత్యక్రీస్తు మీద యుద్ధమును ప్రకటించును.

ఎప్పుడు పాత్రలు విప్పబడతాయి? యేసే స్వయాన చెప్పినదేమనగా అనేకులు నా నామములో వస్తారు,....... నేనే క్రీస్తును అని చెప్పి అనేకులను మోసపుచ్చుదురు (మత్తయి24:5). ఇది అంత్యక్రీస్తు యొక్క ఆత్మయై ఉన్నది. అంత్యక్రీస్తు యొక్క ఆత్మ ఇప్పటికే లోకములో ఉన్నది ఎప్పుడు మొదటి ముద్ర విప్పబడినదో.

## మొదటి ముద్ర

ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు, యెహాను ఒక తెల్లని గుఱ్ఱమును చూశాడు, దానిమీద ఒకడు విల్లుపట్టుకొని కూర్చుండియుండెను. అతనికి ఒక కిరీటము ఇయ్యబడెను, అతడు జయించుచు, జయించుటకు బయలు వెళ్లెను (ప్రకటన... 6:1,2)తెల్లని గుఱ్ఱముమీద కూర్చున్న వ్యక్తి క్రీస్తు విరోధికాదు, అతడు అనేక దేశాల మధ్యనుండి వచ్చును. అతడు ఆత్మ కాదు, అయితే రాజులలో ఒక రాజు లేక ప్రసిడెంట్లలో ఒక ప్రసిడెంట్ లేక దేశ ప్రధానమంత్రులలో ఒక ప్రధానమంత్రియై ఉంటాడు. ఇక్కడ తెల్లని గుఱ్ఱముమీద వచ్చిన వ్యక్తి క్రీస్తు విరోధి ఆత్మయై ఉన్నాడు, ఈ ఆత్మ మొదటి శతాబ్ధమునుండే పనిచేయుచున్నది. మొదటి శతాబ్ధములో నివసించిన అపొస్తలుడైన యోహాను క్రీస్తు విరోధి ఆత్మ యొక్క సన్నిధి గురించి సాక్ష్యమిచ్చాడు మరియు తన పత్రికలో హెచ్చరించి ఈ విధముగా చెప్పాడు. చిన్న పిల్లలారా, యిది కడవరి గడియ. క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు, ఇది కడవరి గడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము (1 యోహాను 2 : 18). తండ్రిని కుమారుని ఒప్పుకొనని వీడే క్రీస్తు విరోధి (1యోహాను 2:22). మనము ఇప్పటికే చెప్పిన విధముగా క్రీస్తు విరోధి అను మనుష్యుడు దేశాలనుండి ఇంకా రావలసినవాడై యున్నాడు మరియు యోహాను సాక్ష్యమిచ్చిన వ్యక్తి క్రీస్తు విరోధి ఆత్మయై ఉన్నాడు. ఈ దినములలో కూడ ఇటువంటి వారిని మనము చూస్తున్నాము. తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి ప్రకటన గ్రంథము 19:11నందు చెప్పబడిన తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న మనుష్యకుమారుడు కాదు.

## రెండవ ముద్ర!

అప్పుడు ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము బయలువెళ్ళెను, మనుష్యులు ఒకని నొకడు చంపుకొనునట్లు భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు ఈ గుఱ్ఱముమీద కూర్చున్నవానికి అధికారమియ్యబడెను, మరియు అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను ( ప్రకటన 6 : 3,4). భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు ఈ మనుష్యునికి అధికారమియ్యబడెను మరియు మనుష్యులు ఒకనినొకడు చంపుకొనునట్లు అధికారమియ్యబడెను అనగా యుద్ధములు మరియు ఉగ్ర కార్యక్రమములు. ఈ పరిస్థితి వేల సంవత్సరముల క్రితమునుండే ఉన్నది. వాడు ఎంతగానో పనిచేయుచున్నాడు.

## మూడవ ముద్ర!

మూడవ ముద్ర విప్పబడినప్పుడు, ఇదిగో ఒక నల్లని గుఱ్ఱము కనబడెను, దానిమీద ఒకడు త్రాసుచేత పట్టుకొని కూర్చుండియుండెను. లోకములో కరవును ప్రవేశపెట్టుటకు అతనికి అధికారము ఇయ్యబడెను.

ప్రపంచములోని అనేక భాగములలో దీనిని మనము చూస్తాము. ఆఫ్రికా దేశాలలో కొన్ని దేశాలు చాలా తరుచుగా ఇటువంటి కరువులను ఎదుర్కొంటున్నాయి. ఇటీవలే, తీవ్రమైన అగ్నిపర్వతము హైతీ అనే ద్వీపమును కొట్టినది, దీని కారణమున భయంకరమైన సునామీ కలుగజేయబడినది, ద్వీపము గుర్తింపబడ కుండునంతగా అపాయము సంభవించినది. అక్కడ ఇప్పుడు ప్రజలు సూర్యుని వెలుగులో తయారుచేయబడిన మట్టిని రొట్టెవలె తింటు న్నారు! శ్రీలంక గొప్ప ఆర్థిక ఇబ్బందిని ఎదుర్కొని ఇంతకు మునుపు ఎన్నడును లేని విధముగా కరువును కలుగజేసినది. ఆఫ్ఘనిస్తాన్ కరువు అంచులలో ఉన్నది. ప్రస్తుత కోవిడ్-19 మహమ్మారి తరువాత ప్రపంచము తీవ్రమైన ఆహారపు కొరతను ఎదుర్కొంటుందని అంచనా వేయబడినది.

బిల్‌గేట్స్ మరియు ఇతర బిలియనేర్లు అమెరికా మరియు ఇతర దేశాలలో లక్షల ఎకరాల వ్యవసాయ భూములను కొని వ్యవసాయము చేయటము ప్రారంభము చేశారు! వారు ఇప్పటికే ధాన్యపు మార్కెట్‌లోనికి ప్రవేశించి వారి వస్తువులను అమ్ముటకు ప్రారంభము చేశారు! మూడు వ్యవసాయ చట్టాలు ఇటీవలే మన దేశములో చేయబడ్డాయి మరియు తరువాత రద్దు చేయబడ్డాయి, ఇది మన బిలియనేర్లు పెద్ద ఎత్తున వ్యవసాయములో ప్రవేశించి వ్యాపారము చేయుటకు బలపరుస్తుంది! చట్టాలు రద్దు చేయబడినప్పటికీ, అవి విశ్రాంతి పొందవు. వారు మన చట్టాలలో ఉన్న లోపాలను ఆధారము చేసుకొని అధికముగా వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వ్యవసాయాధారమైన వ్యాపారము లోనికి ప్రవేశించుదురు. ధనవంతులు ఇప్పటికే దేశమంతట పెద్ద గోడౌన్లను నిర్మించారు. ఏమి సంభవిస్తుంది? వారు ధాన్యపు నిల్వలను మొత్తముగా నిలిపివేసి కృత్రిమ కొరతను కలుగజేయుదురు. ఇప్పుడు ఒక కేజి బియ్యము 50 రూపాయలకు అమ్మబడు చున్నాయి అయితే వారు కేజి బియ్యమును 500 రూపాయలకు అమ్ము పరిస్థితులను తీసుకొని వస్తారు. ఈవిధముగా, ముద్రలతో మనిషి అనగా క్రీస్తు విరోధి ఆత్మ కలిగిన మనుష్యుడు ఇంత గొప్పగా పనిచేయుచున్నాడు!

## నాలుగవ ముద్ర!

ఇదిగో పాండుర వర్ణముగల ఒక గుఱ్ఱము కనబడెను, దానిమీద కూర్చున్నవాని పేరు మృత్యువు. పాతాళ లోకము వానిని వెంబండించెను. ఖడ్గమువలనను కరవువలనను మరణమువలనను (జంతువుల ద్వార మహమ్మారి యొక్క వ్యాప్తి). భూమిలోనుండి క్రూరమృగముల వలనను భూనివాసులను చంపుటకు భూమియొక్క నాలుగవ భాగముపైన అధికారము అతనికి ఇయ్యబడెను. రాజ్యము మీదికి రాజ్యములు లేచును మరియు ప్రపంచము ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధములను 1918 మరియు 1945న చవిచూసినది మరియు మిలియన్ల సంఖ్యలో మనుష్యులు మృతి చెందారు. ప్రపంచములోని అనేక భాగములలో యుద్ధము చోటుచేసుకుంటుంది మరియు అధిక నిష్పత్తిలో ప్రాణ నష్టమును కలుగజేసినది. రష్యా మరియు ఉక్రెయిన్ వంటి దేశములు యుద్ధములో ఉన్నాయి! హెచ్ఐవి, హెచ్ఐవి ఒన్, ఇన్‌ఫ్లూయెంజ (1918), హెచ్ 2 యన్ 2 ( 1957), జికా (2018), 1968 యొక్క ఫ్లూ (2020) మరియు నిఫా (2021), మరియు ప్రస్తుత కోవిడ్ -19 అను వైరస్‌లు మిలియన్ల ప్రాణ నష్టమును కలుగజేశాయి. ఇటువంటి వైరస్‌లను జంతువులు తీసుకొని వస్తున్నాయి. అవి మానవ జీవితానికి అపారమైన నష్టమును కలుగ జేస్తున్నాయి. ఒకసారి వైరస్ ప్రారంభమయిందంటే అది వెంటనే వెళ్లిపోదు! నేటికి కూడ అది వ్యాప్తి చెందుతూనే ఉంటుంది.

## ఐదవ ముద్ర!

ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను యోహాను బలిపీఠము క్రింద చూశాడు. వధింపబడిన ఆత్మలు ఎవరనగా ఏడేండ్ల శ్రమలకాలములోని మూడున్నర శ్రమల కాలమునందు దేవుని వాక్యము కొరకు మరియు సంఘము ఎత్తబడిన తరువాత ఆయన సాక్ష్యము కొరకు నిలబడి చనిపోయినవారు. కాబట్టి, ఈ ముద్ర సంఘము ఎత్తబడిన తరువాత విప్పబడుతుంది.

## ఆరవ ముద్ర!

ఇప్పటివరకు విప్పబడిన ముద్రల మధ్య ఆరవ ముద్ర యొక్క ఫలితము చాలా తీవ్రముగా మరియు విధ్వంసకరముగా ఉంటుంది. సంభవింపబోవు ఫలితములు ప్రకటన గ్రంధము 6 : 12-17 నందు చెప్పబడినట్లుగా మత్తయి సువార్త 24వ అధ్యాయములో జాబితా ఇవ్వబడినది. అవి క్రింది విధముగా ఉన్నాయి.

1. గొప్ప భూకంపము సంభవిస్తుంది, మరియు సూర్యుడు వెంట్రుకవలె నలుపుగా మారతాడు మరియు చంద్రుడు ఎరుపుగా మారును.
2. నక్షత్రములు భూమిమీద రాలిపోవును, అంజూరపు చెట్టు తన యొక్క అకాలపు పండ్లను బలమైన గాలికి ఏవిధముగా రాలుస్తుందో ఆ విధముగా నక్షత్రములు రాలిపోవును.
3. ఆకాశము చుట్టబడినప్పుడు చుట్టవలె వెనక్కి తగ్గుతుంది, మరియు ప్రతి పర్వతము మరియు ద్వీపము దాని స్థలమునుండి కదలించబడుతుంది.
4. భూలోక రాజులు, గొప్పవారు, ధనవంతులు, సైన్యాధికారులు, బలవంతులు, ప్రతి దాసుడు మరియు ప్రతి స్వతంత్రుడు గుహలలో దాగుకొనును మరియు పర్వతముల యొక్క రాళ్లలో దాగుకొనును.
5. వారు పర్వతములకు మరియు రాళ్లకు ఈ విధముగా చెప్పుదురు, మామీద పడుడి మరియు సింహాసనముమీద కూర్చున్న వాని యెదుట నుండి మమ్ములను దాచుము మరియు గొఱ్ఱెపిల్ల యొక్క ఉగ్రత నుండి మమ్ములను తప్పించుము!
6. ఆయన ఉగ్రత దినము వచ్చినది, దానియెదుట ఎవరు నిలువగలరు?

ప్రియమైన స్నేహితులారా, సంభవింపబోవు విధ్వంసములు లేక సంభవిస్తున్నవి లేక

...... తరువాయి భాగము 6వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,

వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

మీడియమ్: హింది /తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మే 19 2022 నుండి జూన్ 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| మే 19 | : భారతదేశములో కోవిడ్-19 కేసులు తగ్గుముఖము పట్టినందును బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 20 | : మా ముద్రణాయంత్రము మరియు 16 భాషలలో ప్రచురణల ముద్రణాయంత్రము మరియు ముద్రించబడినవి మిషన్‌ఫీల్డులకు పంపించుటలో దేవుని ఆశీర్వాదమును బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 21 | : కోవిడ్ -19 కాలమున మా ప్రతిధ్వనించుపిలుపు కార్యక్రమముల -న్నిటిని దేవుడు ఆశీర్వదించాడు. |
| మే 22 | : మా ఉపసంపాదకుల మరియు వారి కుటుంబముల ప్రయోజనములను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 23 | : మా ప్రార్థన భాగస్వాములు, చందాబాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి |
| మే 24 | : మా సంఘములోనికి అభిషేకముతో నూతన విశ్వాసులను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| మే 25 | : దేవుడు గత నెలలో మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలను ఆశీర్వదించాడు |
| మే 26 | : మా పరిచర్య ప్రయాణమును దేవుడు ఆశీర్వదించినందుకు కృతజ్ఞతగా ఆయనను స్తుతించుడి. |
| మే 27 | : హిందీ వేదాంత కోర్సు కొరకు మా ఆన్‌లైన్ తరగతులను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి |
| మే 28 | : మన దేశమును కాపాడుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| మే 29 | : వేదాంత సభలను క్రమముగా నిర్వహించుటకు దేవుడు మమ్ములను బలపరచుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 30 | : గత నెలలో మా అక్కఱలను దేవుడు తీర్చినందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 31 | : 1969 నుండి మాసపత్రిక విషయములో మా సమర్పణను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| జూన్ 01 | : మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూన్ 02 | : మా పనివారియొక్క కుటుంబములపైన దేవుడు తన ఆశీర్వాదము -లను కుమ్మరించినందును బట్టి ఆయనను స్తుతించుడి. |
| జూన్ 03 | : మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త చెడు అధికారములను నుండి మన ప్రభువైన దేవుడు కాపాడుచున్నాడు అందును బట్టి దేవుని స్తుతించుడి. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| జూన్ 04 | : సువార్త ముద్రణాయంత్రమును ప్రభువు ఆశీర్వదించునట్లు ప్రార్థించుము. |
| జూన్ 05 | : మా రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాలకు కావలసిన విద్యార్థులను దేవుడు అనుగ్రహించులాగున ప్రార్థించుము. |
| జూన్ 06 | : దేవుని పట్ల అన్ని దేశములు యథార్థముగా ఉండునట్లు ప్రార్థించుము. |
| జూన్ 07 | : మా ఆంగ్ల ఉపసంపాదకుడు మరియు సహోదరుడైన యమ్. పాల్‌రాజ్ గారు తన అనారోగ్యము నుండి పూర్తిగా కోలుకొని సమాధాన జీవితమును జీవించునట్లు ప్రార్థించుము. |
| జూన్ 08 | : ప్రపంచమునుండి కరోనావైరస్ పూర్తిగా వైదొలగునట్లు ప్రార్థించుము. |
| జూన్ 09 | : ప్రతి విధమైన మార్గములో మరియు కొలతలలో మా పరిచర్య విస్తరించునట్లు ప్రార్థించుము. |
| జూన్ 10 | : మన దేశ ఐక్యత మరియు అన్ని పరిస్థితులలో మరియు ప్రణాళికలలో అభివృద్ధి కొరకు ప్రార్థించుము. |
| జూన్ 11 | : మా సంస్థ, ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబముల ప్రయోజనముల బట్టి దేవుని స్తుతించుడి. |
| జూన్ 12 | : అన్ని విశ్వాసముల మధ్య ఐక్యత ఉండునట్లు ప్రార్థించుము. |
| జూన్ 13 | : అన్ని క్రైస్తవ సంస్థలపైన కాపుదల మరియు ఆశీర్వాదము కొరకు ప్రార్థించుము. |
| జూన్ 14 | : సువార్త అందని ప్రదేశములో సువార్తను అందించుటకు మమ్ములను దేవుడు బలపరచునట్లు ప్రార్థించుము. |
| జూన్ 15 | : ప్రపంచమంతట ఉన్న ప్రజల క్షేమముకొరకు ప్రార్థించుము. |
| జూన్ 16 | : మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో-ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని ప్రార్థించుము. |
| జూన్ 17 | : భూమిమీద ఆయన రాజ్యమును నిర్మించుటకు మాకు కావలసిన అధిక శక్తిని అనుగ్రహించునట్లు ప్రార్థించుము. |
| జూన్ 18 | : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి దేవుడు కాపాడునట్లు ప్రార్థించుము. |

4వ పేజీ తరువాయి భాగము..

సంభవించినవి గత 50 సంవత్సరములో ఎప్పుడు చూడలేదు మరియు దాని తరువాతనే ఇవన్నియు సంభవించడము చూస్తున్నాము. పైన చెప్పబడిన జాబితా సంభవించుటకు ప్రారంభము చేయబడ్డాయి మరియు రాబోవు దినములలో ఇది దానియొక్క పతాక సన్నివేశమునకు చేరుతుంది, ఇది అతి త్వరలో చోటుచేసుకుంటుంది లేక 50 లేక 100 సంవత్సరముల లోపే చోటుచేసుకుంటుంది. ప్రభువుకు ఒక దినము 1000 సంవత్సరములు మరియు 1000 సంవత్సరములు ఒక దినమువలె ఉన్నాయి, ఆయన నిత్యత్వము నుండి ఉన్నవాడు అనగా సృష్టికి ముందు మరియు తరువాత.

## ఏడవ ముద్ర!

ఆయన యేడవ ముద్ర విప్పినప్పుడు పరలోకమందు ఇంచుమించు అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను (ప్రకటన ....8:1). ప్రపంచమంత గందరగోళము మరియు కలవరములో ఉన్నప్పుడు, అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను అనగా దాని అర్థము ప్రపంచము చూడవలసిన గొప్ప విధ్వంసమును అది విప్పుతుంది అని మనము గమనించవలసియున్నది. ఏడవ ముద్ర విప్పబడటము చేతనే ఏదైనా విధ్వంసము సంభవించడము లేదు అయితే ఏడు బూరలు ధ్వనించటము మరియు ఏడు పాత్రలు భూమిమీద కుమ్మరించబడటము వెనువెంట జరుగుచు రావడము చేత గొప్ప విధ్వంసము సంభవిస్తుందని ఇది తెలియజేస్తుంది. యేడేండ్ల శ్రమలకాలములోని మొదటి మూడున్నర సంవత్సర కాలములో (1240) బూరలు ధ్వనిస్తాయని బైబిల్ పండితులు విశ్వసిస్తారు. మరియు మిగిలిన మూడున్నర సంవత్సర కాలములో ఏడు పాత్రలు కుమ్మరించబడునని విశ్వసించుదురు. ఏడేండ్ల శ్రమల కాలము ప్రారంభము కాకమునుపే విశ్వాసులు ఎత్తబడుదురు.

ఇప్పుడు జరుగుచున్నవాటిని మనము వర్ణించవలసియున్నది మరియు 50 సంవత్సరముల క్రిందట చోటు చేసుకొనలేదు. మరియు మొదటి నాలుగు ముద్రలు విప్పబడటము నిలుపుదలకు రాలేదు అయితే అవి ప్రపంచములో ఉన్నాయి మరియు సంభవించుచున్నాయని మనము అర్థము చేసుకొనవలసియున్నది.

## భూకంపము, సూర్యుడు నలుపు అగుట మరియు చంద్రుడు ఎరుపుగా మారుట!

భూకంపములు మొదటి శతాబ్దపు లేక ఇంకా ముందునుండే సంభవించుచున్నవి. అయితే వాటి తీవ్రత మరియు తరచుగా సంభవించడము ప్రస్తుత దినములతో పోల్చినప్పుడు అంత ప్రాముఖ్యత లేనివిగా ఉన్నాయి. దాదాపు 10 సంవత్సరాల క్రితము, భారతదేశములోని గుజరాత్ రాష్ట్రము తీవ్రమైన భూకంపమును రుచిచూచినది మరియు వందల మంది మరణించారు మరియు వందల ఇల్లు నేలమట్టమయ్యాయి లేక మునిగిపోయాయి. మరియు ఇటీవలనే, జపాన్‌లోని ఫుకుషిమా బలమైన భూకంపమును చూచినది దానివలన న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పూర్తిగా నాశనమయినది. 2004వ సంవత్సరములో, ఇండోనేషియాలో ఒక భూకంపము సంభవించినది అది ప్రాణములకు తీవ్ర నష్టమును కలుగజేసినది మరియు ఆస్తినష్టమును కలుగజేసినది మరియు దానిని వెంబడించిన సునామీ సముద్రతీర దేశములైన భారతదేశము, శ్రీలంక, థాయ్‌లాండ్ మరియు ఇతర దేశాలలో అధిక సంఖ్యలో ఆవిర్భవించి అనేక లక్షలమంది చనిపోవుటకు కారణమైనది. భారతదేశములోని తూర్పు తీర ప్రాంతములలో ఈ సునామీ చాలా తీవ్రతతో సంభవించినది మరియు దీని కారణముచేత 1.50 లక్షల మంది చనిపోయారు!

ప్రపంచములోని అనేక భాగములలో భూకంపములు పలురకములైన తీవ్రతలతో సంభవించాయి మరియు వాటియొక్క తరచుదనము మరియు తీవ్రతలో సమయ సమయానికి మార్పు చెందుచు ఉన్నది. భూకంపములు మరియు సునామీల విషయములో మానవుని యొక్క దుర్బలమైన పరిస్థితిని ఈ విషయాలు తెలియజేస్తాయి.

పాలపుంతలో సూర్యుడు అనేది మన యొక్క పెద్ద గ్రహమై యున్నది. గత 50 సంవత్సరములు లేక ఇంకా ఎక్కువ సంవత్సరముల క్రిందట బ్రిటన్‌కు చెందిన గొప్ప శాస్త్రవేత్తయైన స్టీఫెన్ హాకిన్స్ సూర్యుని ఉపరితలముమీద నల్లని రంధ్రములు ఉన్నాయని చెప్పుచు వచ్చాడు. ఈ మాట కరెక్ట్ని నమూకార్పగలిగినది మరియు అనేకమంది శాస్త్రవేత్తలు దానిని అంగీకరించుటకు ప్రారంభము చేశారు మరియు నాసా కూడ దానికి అంగీకరించినది. సూర్యుని ఉపరితలమునుండి హైడ్రోజన్ మండిన కారణముచేత ఈ నలుపు రంధ్రములు అనేవి ఏర్పడ్డాయి దీనివలన పెద్దలోయవలె పెద్ద రంధ్రములు పడ్డాయి. ఈ సంఘటనలు సూర్య వేడిమిని అధికము చేశాయి మరియు రేడియేషన్ ప్రసరించుటకు కారణమైనది. సోలార్ సునామీగా పిలువబడిన ఈ సంఘటన సంభవించినది మరియు నలుపు రంధ్రములనుండి వేడి గాలులు ప్రవహించుచున్నాయి మరియు సూర్యునినుండి ప్రసరించుచున్నాయి. ఇవి విద్యుత్ పరమైన కణాలు ఇవి సూర్యునికి దగ్గరగా ఉన్న గ్రహములమీద ప్రభావము చూపుతాయి. మన భూమి సూర్యుని నుండి మూడవ గ్రహము మరియు మనము అపాయకరమైన జోన్‌లో ఉన్నాము.

ఇటీవలే ఇది ప్రపంచమును 29-01-2022న తాకినది మరియు అంటార్కిటికా ప్రాంతము మరియు గ్రీన్‌ల్యాండ్ ద్వీపమునకు ఎంతో నష్టమును చేకూర్చినది. సాధారణముగా, ద్వీపము ఎల్లప్పుడు మంచు చేత కప్పబడుతుంది మరియు అక్కడ వర్షము ఎంతమాత్రము ఉండదు. సోలార్ సునామీ మరియు ఉష్ణోగ్రతలలో మార్పులు రావడము చేత, ద్వీపము పచ్చగా మారినది

...... తరువాయి భాగము 6వ పేజీలో


## ప్రతిధ్వనించు పిలుపు యొక్క నెహెమ్యా బైబిల్ కళాశాలలు

**(రెసిడెన్షియల్- హిందీ మరియు సాయంకాల- తమిళ్)**



ఏషియా థియాలజికల్ అసోసియేషన్ (ఎటిఎ)

సభ్యత్వము కొరకు రిజిస్టర్డ్ చేసుకొన్న అభ్యర్థి



**23వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమము**

జూన్ 03వ తేది, 2022 శుక్రవారము,
సాయంత్రము 5 గంటలకు

**at Balar Kalvi Nilayam Hall,**
M.R.C. Centre, Anitha Matriculation
School Compound, 5/6, Ritherdon Road,
Vepery, Chennai - 600 007.

ప్రార్థించి మరియు పాలుపంపులు పొందుము!

- ❋ 2022 -2023వ సంవత్సరమునకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి!
- ❋ అర్హత కలిగిన విద్యార్థులను దయచేసి సిఫారసు చేయండి!!
- ❋ రెసిడెన్షియల్ హిందీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందుబాటులో ఉన్నది!!!
- ❋ Classes for the academic year 2022-23 will commence on 06.06.2022!!!!

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్, ప్రసిడెంట్

ఆ ప్రాంతములో అధిక మొత్తములో మంచు కరిగిపోవుటచేత సముద్రపు మట్టము పెరిగి సముద్రపు లోతట్టు దేశాలు ముంపునకు గురియయ్యాయి. సముద్ర తీరమున ఉన్న దేశాలకు ప్రజలను క్షేమకరమైన ప్రదేశములకు పంపించాలని హెచ్చరికలు జారీచేశాయి. ఇండోనేషియా ఇప్పటికే దాని ప్రధాన కార్యాలయమైన జగర్తాను క్షేమకరమైన ప్రదేశమునకు మార్చినది మరియు దాదాపు 20 లక్షల మంది ప్రజలు ఒక స్థలము నుండి మరొక స్థలమునకు వెళ్ళ పనిలో ఉన్నారు.

ప్రస్తుతము సూర్యుని ఉపరితలముపై 12 శాతము నలుపు రంధ్రములు ఆక్రమించుకున్నాయి మరియు 100 శాతమునకు కూడ వెళతాయి! ఇది సంభవించినప్పుడు, బైబిల్‌నందు చెప్పబడినది నెరవేరుతుంది.

సోలార్ సునామి చేత దాడికి గురియయ్యే చాలా దుర్భలమైన పరిస్థితిలో ప్రపంచము ఉన్నది. ప్రపంచములు నిర్మించబడినప్పుడు, దేవుడు మూడు రక్షణకరమైన పొరలను భూమిమీద రూపించాడు ఈ పొరలు సూర్యుని నుండి వచ్చు అపాయములనుండి భూమిని కాపాడుతుంది. మొదటి పొర, భూమిపై కప్పబడియున్న నీటిపొర ఎండిపోయియున్నది, ఇది నోవహు దినములలో జలప్రళయముచేత లోకము నాశనము అయినప్పుడు సంభవించినది. రెండవ రక్షణకరమైన పొరయైన ఓజోన్ కూడ పూర్తిగా తినివేయబడినది. ఇది విషపూరితమైన వాయువులచేత అనగా కార్బన్‌డయాక్సైడ్, నైట్రోస్ ఆక్సైడ్ మొదలగు వాటిచేత తినివేయబడినది. ఈ వాయువులు భారీ పరిశ్రమలనుండి, ఆటోమొబైల్స్ మరియు ఇతర వాటినుండి వెలువడుచున్నవి. ఓజోన్ పొర మన జీవిత కాలములోనే తినివేయబడినది! ప్రస్తుతము, మూడవ పొర, అయస్కాంత పొలము మాత్రమే రేడియేషన్ నుండి మనలను రక్షించుటకు ఉన్నది. నిరంతరము విషపూరితమైన వాయువుల కారణమున ఇది కూడ బాధింపబడుతుంది.

యూఎన్‌ఓ ఇప్పటికే ప్రపంచ దేశాలకు ఒక పిలుపును ఇచ్చినది అదేమనగా ఉన్నత పారిశ్రామిక దేశాలన్నియు జీరో పొగను కలిగియుండాలని నిశ్చయము చేసినది. ప్రతి దేశము సున్నా ఉద్గారమును కలిగియుండుటకు కొంత సమయమును తీసుకోవాలని నిశ్చయించడము జరిగినది మరియు భారతదేశము ఇప్పటి నుండి 30 సంవత్సరముల వరకు కాలమును తీసుకున్నది!

సూర్యుని ఉపతరితలముపైన వేడి పెరుగుచున్న కారణముచేత, ఆర్కిటిక్ ప్రాంతము మరియు ఇతర ప్రదేశములలోని మంచు వేగముగా కరిగి మరియు సముద్రపు మట్టము పెరిగినది. వాతావరణములో ఉష్ణోగ్రత పెరుగుటకు ఇది కూడ కారణమైనది మరియు దీని కారణముచేత, ఇంతకు పూర్వము సంభవింపని విధముగా వర్షములు యూరోపియన్ దేశాలు మరియు చైనాలో ఇటీవల విధ్వంసములను కలుగజేయుచున్నాయి.

రాబోవు దినములలో నలుపు రంధ్రముల ప్రాంతము సూర్యుని ఉపరితలముపైన విస్తరించినట్లయితే మరియు సోలార్ సునామీ పెరిగే సాధ్యత ఉన్నందుకు, ప్రపంచ దేశాలు భయము మరియు నిరాశ గుప్పిట్లో ఉన్నాయి. వారి హృదయమునకు దగ్గర ఉన్న వారి వస్తువులను కాపాడుకోవడానికి మరియు కనీసము కొంతమందినైన కాపాడుకోవడము కోనము అనేక మార్గములను కనిపెట్టుదురు. అమెరికా ఇందులో ముందంజలో ఉన్నది 100 కంటే ఎక్కువ బంకర్లను పెద్ద కొండలు మరియు పర్వతములక్రింద అభివృద్ధి చేసుకొనుచున్నది.

ప్రతి బంకరు 1400 నుండి 2000 అడుగుల యొక్క లోతులో రూపించబడుచున్నది. ప్రతి బంకర్ ఆకారములో మార్పు ఉండవచ్చును. ఏది ఏమైనా, ప్రతి బంకరు చిన్న పట్టణము వంటి ఆకారముతో కూడుకొనినది మరియు అందులో నివసించుటకు కావలసిన ప్రతిది అక్కడ సిద్ధము చేయబడుచున్నది! ప్రతి బంకరు 4 నుండి 6 నెలల వరకు నివసించే సౌకర్యములను కలిగియున్నది మరియు ప్రతి యొక్క బంకరుకు ఖరీదు లేక బాడుగ 2 లక్షల డాలర్లు! ప్రైవేటు వ్యక్తులు కూడ వీటి కోసము పోరులో ఉన్నారు.

యూరోపియన్ దేశాలలో అనేక దేశాలు ప్రజలకు సహాయమును అందించుటకు బంకర్లను అభివృద్ధి చేసుకొనుటకు ప్రారంభము చేశాయి. నార్వే, స్విట్జర్లాండ్, స్వీడెన్ వంటి మొదలగు దేశాలు ముందు వరుసలో ఉన్నాయి. ఒక మిలియన్ డాలర్ ప్రశ్న జవాబును పొందుటకు నిలిచియున్నది. భూకంపములు లేక అగ్నిపర్వతములు సంభవించినప్పుడు, ఏ బంకర్లు కాపుదలను ఇవ్వగలవు. ప్రపంచము వినాశనము క్రింద ఉన్నప్పుడు, 4 లేక 6 నెలల కాపుదల సరిపోతుందా? మనిషి దేవుని ప్రణాళికలను పాడుచేయలేడు!

వాతవరణ మార్పుపైన ప్రపంచ సంస్థ ఒక నివేదికను ఫిబ్రవరి 28, 2022న ప్రచురము చేసినది. ఉష్ణోగ్రత 1.5 లేక అంతకంటే ఎక్కువ రాబోవు రెండు దశాబ్ధములలో పెరుగుతుందని అది ప్రపంచ దేశాలను హెచ్చరించినది. ఇది ప్రకృతిపై మరియు ప్రజలపై వ్యతిరేకమైన ప్రభావమును కలిగియుంటుంది. భారతదేశములోని అనేక పట్టణములు 35-36 డిగ్రీల సెంటిగ్రేడును దాటివేశాయి. కాబట్టి, మానవుడు నివసించుటకు నివాసయోగ్యము కాని విధముగా ప్రపంచము తయారవుచున్నది!

ప్రపంచమును భయపెట్టుచున్న మరొక ప్రమాదము ఏమనగా అనేకసార్లు ఈ ప్రపంచమును నాశనము చేయుటకు భూమియొక్క లోపలి భాగములో పేలుడు పదార్థములైన న్యూక్లియర్ బాంబులు గుట్టలు గుట్టలుగా ఉంచబడియున్నాయి! ఒక వింతైన భూకంపము లేక అగ్నిపర్వతము సంభవించినప్పుడు న్యూక్లియర్ ఆయుధశాల మరియు ప్రేలుడు పథార్థములకు ఏమవుతుంది. దాదాపు ప్రస్తుతము అన్ని ఇల్లులు అభివృద్ధి చెందిన దేశాలు మరియు భారతదేశములో యల్ పి జి గ్యాస్ కనెక్షన్లతో సంబంధము కలిగియున్నాయి. అపాయము సంభవించినప్పుడు, యల్ పి జి మరియు దానియొక్క బలమైన ట్యాంక్‌లకు ఏమి సంభవిస్తుంది? కాబట్టి, ప్రపంచము అగ్ని పర్వతము మీద కూర్చున్నది అనుటలో ఏ మాత్రము సందేహము లేదు!

ప్రపంచములోని అనేక భాగములలో చంద్రుడు ఎరుపుగా కనిపించడము మనము చూస్తున్నాము. భారతదేశములో ఇటీవలనే అది కనిపించినది మరియు ప్రజలు వారి కళ్లచేతనే చూడ గలిగారు. దాని యొుక్క తరచుదనము ఇటీవల సంవత్సరములలో ఎక్కువైనది!

ఆస్టెరాయిడ్లు మరియు రూపకాలు పరలోకము నుండి రాలును అనేది సాధారణమైన దృశ్యము. ఇటీవల కాలములోనే ఆరు టన్ల ఆస్టెరాయిడ్లు సముద్రముమీద పడ్డాయి. ప్రస్తుతము, దాని తరచుదనము పెరుగుచున్నది. మరియు బైబిల్‌లో వ్రాయబడినట్లుగా, బలమైన గాలికి అంజూరపు చెట్టు నుండి అంజూరపు పండ్లు రాలునట్లు నక్షత్రములు ఆకాశమునుండి రాలుటకు ప్రారంభము చేయును.

వేడి వృద్ధియగుచున్న కారణముచేత, ఆకాశము ఒక చుట్టవలె బైబిల్‌లో వ్రాయబడినట్లు చుట్టబడుతుంది. మరియు పర్వతములు మరియు లోతట్టు ప్రాంతములు తీవ్రమైన భూకంపములు మరియు అగ్నిపర్వతములు బద్ధలు అగుటచేత కదలించబడతాయి.

విపత్తు విధ్వంసములచేత, ప్రజలు వారి ఇల్లులు విడిచి పర్వతములు మరియు కొండల క్రింద దాగుకొనుటకు తిరుగుదురు మరియు తమ మీద పడుమని కొందరు వాటితో చెప్పుదురు! ఆ దినములలో, మరణము వారినుండి తప్పించుకుంటుంది.

ప్రకటన గ్రంధము 13వ అధ్యాయము 16 నుండి 18 వరకు చెప్పబడినట్లు, ప్రపంచములోని ప్రతి వ్యక్తి, చిన్న లేక పెద్దయైనటువంటి ప్రతి ఒక్కరు తన కుడిచేతమీద లేక నుదుటిమీద వేయించుకోవాలి. దీనికిగాను, క్రీస్తు విరోధుల ఏజెంట్లు నివసించుచు ప్రతి వ్యక్తియొక్క రికార్డును భద్రము చేయుచు ఉన్నారు. దాదాపు అన్ని దేశాలు ఇప్పటికే ఆధార్ వంటి కార్డును ఇచ్చినది. మొబైల్ నంబర్, బ్యాంక్ అకౌంట్ సంఖ్య 16 నుండి 18 వరకు అనగా కంప్యూటర్ కోడ్‌గా రెండు అంకెలు అదనముగా ఏర్పాటుచేయబడతాయి. 18వ సంఖ్యను మనము లెక్కించినట్లయితే, అది మృగము ముద్రయైన 666 అను ప్రత్యేక సంఖ్య వస్తుంది. ఈ విషయాలన్ని బయోచిప్‌నందు భద్రపరచబడతాయి మరియు ఈ చిప్ కుడిచేయి లేక నుదుటిమీద ప్రవేశపెట్టబడుతుందని చెప్పబడినది! క్రీస్తు విరోధుల వ్యక్తులు ఈ చిప్‌ను ప్రవేశపెట్టుటకు అవకాశము కొరకు ఎదురు చూచుచున్నారు!

ఏడేండ్ల శ్రమల కాలమునకు సమస్తము సిద్ధము చేయబడినది. ఆరవ ముద్ర కూడ విప్పబడినది మరియు దాని ప్రభావము పడినది.

...... తరువాయి భాగము 9వ పేజిలో



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## దేవుడు రూపించువాడు!

దేవుని కృపచేత నేను నా 9, 10 మరియు 11 తరగతులు 1962 నుండి 1965 వరకు నా స్వగ్రామమునకు సమీపముగా ఉన్న ఎరనీయల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. దాని తరువాత నేను నా ప్రీ యూనివర్సిటీ కోర్సును ( పి.యు.సి) లక్ష్మీపురమ్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మరియు సైన్స్ నందు చదువుకున్నాను, ఇది కూడ నా స్వగ్రామమునకు దగ్గరగా ఉన్నది.



Rev. Dr. A. Selvaraj

రెవరెండ్. డాక్టర్. ఎ. సెల్వరాజ్, ప్రస్తుతము యెర్కాడ్‌నందు ప్రభువును సేవించుచున్నాడు, జమునా మారుథూర్‌నందు తెగలవారి మధ్యలో అనేక సంవత్సరముల నుండి మిషనరీగా పనిచేయుచున్నాడు. అతడు నాతో కలసి ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. అతడు నా ఆత్మ సంబంధమైన మార్గదర్శకుడు.

అతడు నాకు స్నేహితుడు మాత్రమే కాదు, అతడు నా పరిచర్యలో నన్ను ప్రోత్సహించాడు. అతడు నా ప్రార్థన జీవితములో నన్ను ప్రేరేపించి నేను ఆత్మ సంబంధముగా పెరుగుటకు నాకు సహాయము చేశాడు. ప్రభువైన దేవుడు మా ఇద్దరిని ప్రపంచములోని వ్యతిరేక శక్తులకు, శరీర మరియు దయ్యపు శక్తులనుండి దూరముగా నడిపించాడు. సినిమాలకు మరియు లోకపు వినోదములకు, చెడు అలవాట్లకు మరియు మత్తు పదార్థములకు బానిసలు కాకుండ మాకు సహాయము చేశాడు. అయితే ప్రభువైన దేవుడు పరిశుద్ధ జీవితములో పెరుగుటకు మాకు సహాయము చేశాడు.

ఆ సమయములో, నా కుటుంబము ఆర్థికముగా వెనుకబడియున్నది. కాబట్టి, నా ఆంటీయైన శ్రీమతి రోజోలెట్ దేవకాటాక్షమ్ నేను కళాశాలలో ఉన్న ప్రతి రోజు మధ్యాహ్న భోజనమును అందిచేది. ఆమె ఉడయార్విలై అని పిలువబడిన స్థలములో నివసించినది. ఆమె పిల్లలు, సహోదరులు. ప్రిన్స్, సహోదరి, జాస్మిన్ ఫోరాల్, సహోదరులు. వైజ్ మరియు నా చిన్న చెల్లి సహోదరి డౌట్టి నన్ను బాగుగా చూసుకున్నారు మరియు చిన్న యేసుకు సమస్తమును అందించిన విధముగా నాకు అందించారు. దేవుని భయము వారి జీవిత విధానము నేను దానిని వారి నుండి నేర్చుకున్నాను.

ఈ కాలములో, నాలో ఒక గొప్ప కోరికను అభివృద్ధి చేసుకొనుటకు ప్రారంభము చేసుకున్నాను. ఎటువంటి మచ్చ లేని వ్యక్తిగా నేను పెరగాలి అనేది నాలో ఉన్నటువంటి బలమైన కోరిక మరియు మంచి గుణములు కలిగిన వ్యక్తిగా పెరగాలి అనేది నాలోని కోరిక. ఈ లోకమును కలుగజేసిన మరియు దానికి సమస్తమును అనుగ్రహించుచున్న ప్రభువైన దేవునికి ఏదైనా ఒక మంచి పని చేయాలని ఎల్లప్పుడు కోరుకొనేవాడిని. దేవుని మాట ప్రకారముగా, మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ.....2 : 13), నేను నిజాయితీగా జీవించాలని మరియు ప్రభువైన దేవుని కొరకు ఏదో ఒక దానిని సాధించాలి అనే గురిని నేను అభివృద్ధి చేసుకున్నాను. ఈ గురిని నేను నెరవేర్చుటకు, నేను నా లోక స్నేహితులకు మరియు బంధువులకు మరియు చెడు ఆస్థిపాస్తులకు నష్టముగా ఎంచుకున్నాను నేను వాటిలో అనేకమైన వాటిని నష్టముగా ఎంచుకున్నాను.

కాబట్టి, నా యౌవన దినములనుండి, దేవుని విషయములో మరియు ఆయనకు సంబంధించిన విషయాలలో తప్ప మరి దేనియందు నేను ఆసక్తి కలిగియుండలేదు. లోక విషయాలలో అనేకమైన సంగతులు నేను కూడ ఎరుగను. నా పాఠశాల ఉపాధ్యాయులలో కొందరు నేను చురుకైన విద్యార్థిని కాదని తలంచారు మరియు వారు నన్ను ఆ విధముగానే చూశారు. అయితే .....నేను, యేసుక్రీస్తును అనగా



*S. Sam Selva Raj*
*(Age : 18)*

సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని ( 1 కొరింథీ...2 : 2). ప్రభువు తనను గురించి మాత్రమే ఆలోచించుటకు నా హృదయమును మరియు నా మెదడును సిద్ధము చేశాడు మరియు ఆ విధముగా జీవించుటకు సహాయము చేశాడు. నా స్థితిని ఒక ప్రత్యేక అవకాశముగా భావించుటకు పరిశుద్ధాత్ముడు నన్ను బలపరచాడు మరియు నేను ఒక బలహీనుడిగా నన్ను గూర్చి నేను తలంచలేదు.

ఉదాహరణకు, పాఠశాలలో లేక నేను ప్రయాణము చేయుచున్న సమయములో నేను ఒక సినిమాను అనుకోకుండ చూచినట్లయితే లేక నేను కొన్ని లోకసంబంధమైన కథలు వినుటకు అవకాశము వచ్చినప్పుడు నా కళ్లు వాటిని చూడవచ్చును మరియు నా చెవులు వాటిని వినవచ్చును. అయితే ఏదియు నా హృదయములోనికి లేక మెదడులోనికి వెళ్లదు. లోకసంబంధమైన ఇటువంటి విషయాలపట్ల తిరస్కరించే కార్యము నాలో కలుగుచున్నట్లుగా నేను గ్రహించగలిగేవాడను. ఏది నేను చూచిన లేక వినిన నా హృదయములోనుండి అది తొలగిపోతుంది. నేను ఏమైతే చూశానో లేక విన్నానో వాటిని తిరిగి జ్ఞాపకము చేసుకోలేను మరియు తిరిగి చెప్పలేను. .......జ్ఞానుల జ్ఞానమును నాశనము చేతును. వివేకుల వివేకమును శూన్యపరతును అని వ్రాయబడియున్నది ( 1 కొరింథీ...1 : 19).

ఏమి తెలియని వ్యక్తినని లోకప్రజలు నన్ను గూర్చి అనుకున్నారు. అయితే నేను దానిని గూర్చి చింతించలేదు. సర్వశక్తుడైన దేవుడు నాలో నివసించుచున్నాడని నేను బాగుగా ఎరిగాను, మరియు ఆయన నన్ను ఉన్నత స్థానమునకు మరియు ఉన్నత స్థలమునకు నడిపించుచున్నాడని నేను ఎరిగాను. లోకపు సామెత ఈ విధముగా చెప్పుచున్నది, నేర్చుకొనుట దొంగలిస్తుంది మరియు దానిని మరచిపోతుంది అది నా జీవితములో నెరవేరలేదు. నేను లోకములో నివసించుచున్నప్పటికి, ప్రత్యేకమైన జీవితమును జీవించుటకు దేవుడు నన్ను నడిపించాడు.

ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడియున్నది.

మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు, ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు.

ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు

దేవుని వలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము (1కొరింథీ... 2:9-12).



Mr. C. Selvam

క్రింద ఇవ్వబడిన పరిస్థితులు, కీర్తిశేషులు శ్రీ. సి. సెల్వమ్, (కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపకుడు) దేవుడు నాపట్ల ఒక ఉద్దేశము కలిగియున్నాడని మరియు ఏదో ఒక గొప్ప కార్యమునకై ఆయన నన్ను రూపించబోవుచున్నాడని గ్రహించాడు. అతడు నా తండ్రియొక్క స్నేహితుడు. అతడు నా ఆర్థిక పరిస్థితిని ఎరిగినవాడు



Mr. Gilbert Roy

మరియు మాస్టర్ ఆఫీస్ పరిపాలన, టైప్ రెటింగ్ మరియు షార్ట్-హ్యాండ్ రైటింగ్ ఇంగ్లీషు మరియు తమిళములో నేర్చుకోవడానికి నాకు సహాయము చేశాడు. అతడు నాతో తరచుగా-నీవు శక్తివంతమైన దేవుని సేవకుడవు అవుతావు అని మరియు మంచి పరిపాలకుడు అవుతావు అని చెప్పేవాడు! అంతేకాకుండ, అతడు తన సహాయకునికి ఈ విధముగా చెప్పాడు-మిస్టర్ గిల్బర్ట్ రాయ్ ఇతనిని చక్కగా చూసుకొనుము. శ్రీ. గిల్బర్ట్ రాయ్ ప్రస్తుతము కన్యాకుమారి క్రైస్తవుల ఫోరమ్ చెన్నైకి ప్రసిడెంటుగా ఉన్నాడు. అతడు నన్ను ఎమియమ్మ సన్యాసిని అమ్మల్ చేతికి నన్ను అప్పగించాడు, ఈమె భక్తికలిగిన వయస్సులో పెద్దదైన దేవుని సేవకురాలు.

ఒక ముద్దలో నుండియే యొక ఘటము ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా? (రోమా 9 : 21). ఈ వచన ప్రకారముగా దేవుడు నన్ను రూపించుటకు ప్రారంభము చేశాడు.

7వ పేజి తరువాయి భాగము.....
విస్తారమైన పరిణామాలు ఇంకా రావలసియున్నది. దేవుని సేవకుడిచేత విపత్తు పాట రూపములో వివరించబడినది. ఈ పాట క్రింది విధముగా ఉన్నది.

1. పరలోకములో దేవుని సైన్యము
మిలియన్లు మరియు మిలియన్లలో
ప్రత్యక్షమవును
జనసమూహములు గుహలలోనికి
పరుగెత్తుదురు
నక్షత్రములు వాటి స్థితిని మార్చుకుంటాయి
మరియు
భూమిమీద ఎక్కడంటే అక్కడ పడిపోవును
అయితే నేను నా ప్రియునితో చేరుదును
నాట్యము చేయుచు మరియు పాడుచు.
హల్లెలూయా! హల్లెలూయా!
( 8 సార్లు)

2. ఐదు ఖండములలోని అన్ని ప్రాంతములు
ముగింపునకు వస్తాయి!
చీకటి కమ్ముకుంటుంది! ఉరుము
విస్ఫోటనము చెందుతుంది!
ఏడ్చుట మరియు కన్నీళ్లు కార్చుట ఉండును!
అయితే పరిశుద్ధులనుండి సాక్ష్యముల పాట
వినిపించబడును.

3. సముద్రము గర్జించును, సరిహద్దులకు
పగళ్లు ఏర్పడును
ఓడలు మునిగిపోవును, బారీ నాశనము
కలుగును!
రవాణా సౌకర్యములు నిలిచిపోవును
ఇక ఎంతమాత్రము ప్రపంచముఉండదు!
విఫలముకాని దేవుని మాట
నెరవేర్చబడుతుంది.

- జె. ఎమిల్ జెబ సింగ్

## ప్రభువు దినము!

మన ప్రభువైన యేసుక్రీస్తు 2000 సంవత్సరాల క్రితము దీనుడైన రక్షకుడిగా గాడిదను ఎక్కి మొదటిసారిగా ఈ లోకములోనికి వచ్చాడు (జెకర్యా 9: 9). అయితే రెండవసారి ఆయన బహిరంగముగా వచ్చు సమయములో ఆయన ఒలీవల కొండమీదికి తన పరిశుద్ధులతో వచ్చును (జెకర్యా 14:4). ఆ దినము ఉగ్రత దినము, ఇబ్బంది గల మరియు నిరాశగల దినము.

ఆ దినము ఉగ్రతదినము,
శ్రమయు ఉపద్రవమును
మహానాశనమును కమ్మదినము,
అంధకారమును గాఢాంధకారమును
కమ్మదినము, మేఘములును గాఢాంధ
కారమును కమ్మదినము.
యెహోవా ఉగ్రత దినమున తమ వెండి
బంగారములు
వారిని తప్పింప లేకపోవును, రోషాగ్నిచేత
భూమియంతయు దహింపబడును, హఠాత్తుగా
ఆయన
భూనివాసులందరిని సర్వ నాశనము చేయబోవు
చున్నాడు.
(జెఫన్యా 1 : 15,18).

ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు, ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు, భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు, అవును ఆమేన్ ( ప్రకటన... 1: 7).

క్రీస్తు విరోధి యొక్క ఏడేండ్ల చెడు పరిపాలన వెంటనే మన ప్రభువైన యేసుక్రీస్తు ఒలీవల పర్వతములమీద దిగును. యేసు యొక్క మొదటి రాకడలో ఆయన లోక రక్షకుడిగా వచ్చాడు మరియు దీనుడిగా వచ్చాడు, అయితే ఆయన యొక్క రెండవ బహిరంగ రాకడలో, ఆయన రాజుల రాజుగా వచ్చును. ప్రస్తుతము ఆయన తెల్లని గుఱ్ఱముమీద వచ్చుచున్నాడు మరియు ఆయన పరిశుద్ధులు కూడ వారి వారి తెల్లని గుఱ్ఱములు ఎక్కి వచ్చుచున్నారు (ప్రకటన...19: 11-14).

భూజనులకు తీర్పు తీర్చుకై యెహోవా వేంచేయుచున్నాడు న్యాయమును బట్టి లోకమునకు తన విశ్వాస్యతను బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును ( కీర్తనలు 96 : 13).

పరిశుద్ధులు ఎత్తబడటముతో కృపాకాలము ముగించబడుతుంది మరియు ప్రజలు వారి క్రియల ప్రకారముగా తీర్పును పొందుకుంటారు! ఇకమీదట ఎంతమాత్రమును కనికరము చూపబడదు. ఒక వ్యక్తి రక్షింపబడాలంటే, కృపాకాలము ముగించబడినది కావున అతడు రక్షింపబడలేడు. అతడు ఇంకను దేవుని రాజ్యములో ప్రవేశించాలంటే, అతడు శ్రమల కాలములో హతసాక్షిగా చనిపోవాలి.

ఇప్పటినుండి ఏ సమయములోనైన ప్రభువును సంఘమును తీసుకొనిపోవుట అనునది చోటుచేసుకొనవచ్చును. కాబట్టి, ఇదే రక్షణకు అనుకూల సమయము.

రక్షణ అనునది దేవుని యొక్క గొప్ప బహుమానము (రోమా 6 : 23). రక్షణ అనునది వ్యక్తిగతము. ప్రతి ఒక్కరు రక్షణ పొందుకోవాలి. నేడు అది నీకు గొఱ్ఱెపిల్ల రక్తము ద్వార ఉచితముగా వచ్చును. ప్రపంచము జీవమును మరియు మరణమును మీకు అనుగ్రహించును! మరణమును తృణీకరించి జీవమును హత్తుకొనుము! దీని కొరకు నీవు యేసువైపు చూడాలి, మారుమనస్సు పొంది మీ పాపమును ఒప్పుకొనుము. ప్రభువైన యేసుక్రీస్తు తన నిష్కళంకమైన రక్తముద్వార మీ పాపములను కడుగుటలో సమ్మదగినవాడు. బైబిల్ సెలవిచ్చునదేమనగా, ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును ( 1 యోహాను 1 : 7). మీరు ఆ విధముగా చేసినట్లయితే, మీరు తీర్పు దినమున ప్రభువు యొక్క ఉగ్రతను తప్పించుకొందురు, ఆ దినమున భక్తిహీనులు, దుష్టులు మరియు తిరుగుబాటుదారులు అను మొదలగువారందరు ఆయన ఎదుట ప్రత్యక్షమై వారి క్రియల విషయమై లెక్క చెప్పవలసినవారై యుండాలి. సమయము గడచిపోదు! నేడే పనిచేయుము!

క్రీస్తు విరోధి ప్రత్యక్షత కొరకు ప్రపంచము సిద్ధముగా ఉన్నది. అతని ఏడేండ్ల పరిపాలన ముగించబడిన తరువాత, ప్రభువైన యేసుక్రీస్తు బహిరంగముగా రాజుగా మరియు నీతిగల న్యాయాధిపతిగా వచ్చి క్రీస్తు విరోధితో మరియు అతని మనుష్యులతో పోరాడును. క్రీస్తు విరోధి వెనుక సాతాను అతనిని నడిపించే శక్తియై ఉన్నది. ప్రభువు తన పరిశుద్ధులందరితో హార్మగెద్దోను వద్ద క్రీస్తు విరోధి మరియు అతని మనుష్యులను కలుసుకొనును. యూదా మరియు ఇశ్రాయేలు ప్రజలు యేసునకు సహకారమును అందించును (జెకర్యా 9 : 13). ఇది ఒకరోజు యుద్ధమై ఉండవచ్చును! క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్త యుద్ధములో ఓడించబడి మరియు పట్టబడి అగ్నితో కూడిన నరకములో పడవేయబడుదురు. సాతాను కూడ పట్టబడి వేయి సంవత్సరములో అగాధములో బంధించబడును! ( ప్రకటన...20: 1,2).

ప్రభువైన దేవుడు యేసుక్రీస్తు యొక్క రాకడ ఏ దినమైనా ఉండవచ్చును! సంఘముగా ఎత్తబడుటకు సిద్ధముగా ఉండుము! దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

************

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**YouTube**

Please subscribe

Kindly view and subscribe our **Echo of His Call YouTube Channel** when you get time. Thanks.

\- Editor

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**

on 6th MAY, 2022

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**

**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**